క్లుప్తంగా

23న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక

మల్దకల్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఈనెల 23న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే అండర్–14, అండర్–17 బాల బాలికలు పోటీలలో పాల్గొనే వారు బోనోఫైడ్, ఆధార్ కార్డులతో 23న ఉదయం 9గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యార్థులకు సన్మానం



గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో బీఏ అభిత, బీఎస్సీ హరిహరణ్‌గౌడ్ పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ సీట్లు సాధించారు. ఈ నేపథ్యంలో శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా, అధ్యాపకులు సీటు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యన్న, రాధిక, సురేందర్ రెడ్డి, బిక్యానాయక్, రమాదేవి, తదితరులు ఉన్నారు.

నిలిచిన అప్రోచ్ రోడ్డు పనులు



అయిజ: మండల కేంద్రంలోని పాతబస్టాండ్–కొత్త బస్టాండ్ మధ్య పెద్ద వాగుపై నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపులా చేపట్టిన అప్రోచ్ రోడ్డు పనులు నిలిచిపోయాయి. వారం రోజుల క్రితం కొంతమేర పనులు చేశారు. ఒకవైపు వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక వెసులుబాటు కల్పించారు. రెండో వైపు నిర్మాణం పనులు వారం రోజులుగా నిలిచిపోయాయి. అప్రోచ్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేసి బ్రిడ్జిని ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి వసతి కల్పించండి



అయిజ: మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో తాగునీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో దాతలు అందజేసిన ఆర్వోప్లాంట్ పనిచేయడంలేదు. మరమ్మతులు చేయించకపోవడంతో ఆర్వోప్లాంట్ అలంకారప్రాయంగా మారింది. ఆర్టీసీ అధికారులు స్పందించి తాగునీటి వసతి కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని కొండేరుకు చెందిన మంద చిన్న బుడ్డన్న అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బీచుపల్లి, యోహాన్, హనుమంతు, పెద్ద సవరన్న, లక్ష్మన్న, బజారన్న, బీసన్న ఉన్నారు.

లారీ ఎక్కిన రైలింజన్



ఉండవెల్లి: జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న లారీపై కొత్త రైలింజన్ తరలిస్తుండగా వాహనదారులు చూస్తూ ఫొటోలు తీసుకున్నారు. శనివారం హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపుగా బెంగుళూరుకు రహదారిపై 54 టైర్ల ట్రక్‌పై రైలింజన్‌ను తరలిస్తుండగా అలంపూర్ చౌరస్తాలో ప్రజలు తిలకించారు.

సంపత్ కుమార్‌కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

అలంపూర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నరసింహ కోరారు. అలంపూర్ పట్టణంలోని టూరిజం అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీలో 30 ఏళ్లుగా పనిచేస్తూ ఎదిగారన్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి తన వంతుగా కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల చెందిన నేత కావడంతో అదిష్టానం ఆ దిశగా ఆలోచన చేసి పీసీసీ ఇవ్వాలన్నారు. సమావేశంలో బుచ్చన్న, ఎల్లన్న, రామకృష్ణ, జాన్, రాముడు, తదితరులు ఉన్నారు.



గద్వాలలో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు



అయిజలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

కొవ్వొత్తులతో ప్రదర్శన

- పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థుల ర్యాలీలు
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

గద్వాల: కోల్‌కతాలో పీజీ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అత్యాచారం, హత్య చేసిన ఘటనను నిరసిస్తూ శనివారం రాత్రి 7.30 గంటలకు బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండల పద్మావతి మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన వారిని వదలొద్దని డిమాండ్ చేశారు. కోల్‌కతా ఘటన అత్యంత దారుణమని, బాధ్యులను గుర్తించకపోవడం, వైద్యులకు తగిన భద్రత, రక్షణ లేకపోవడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామంజనేయులు, నర్సింహా, దేవదాసు, అనిల్‌కుమార్, కౌన్సిలర్ జయశ్రీ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

అయిజ: కోల్‌కతాలో జరిగిన మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్యను ఖండిస్తూ పట్టణంలోని బీజేర్ పాఠశాల విద్యార్థులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ సూర్యచంద్ర మాట్లాడారు. ఈ సంఘటన దేశానికి సిగ్గుచేటన్నారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గద్వాల అర్బన్: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతున్నారంటే దేశంలో పరిస్థితి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చని, ఆస్పత్రిలోని డాక్టర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరి, రేణుక, బీసమ్మ, కృష్ణవేణి, కళావతి, సౌమ్య తదితరులు ఉన్నారు.

దాడులను అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

దేశంలో చిన్నారులు, విద్యార్థినులు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో విద్యార్థినులు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగినట్లు పార్లమెంట్‌లో లెక్కలు తేల్చారని విమర్శించారు. మహిళల కోసం తీసుకొచ్చిన చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని, అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. కలకత్తాలో అత్యాచారానికి గురైన వైద్యవిద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ తరుపున పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివ, పవన్, తదితరులు ఉన్నారు.



గద్వాల కళాశాలలో మాట్లాడుతున్న కిరణ్



గద్వాలలో నిరసన తెలుపుతున్న మహిళలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆదిశిలా క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆంజనేయ స్వామి దర్శనం కోసం భక్తుల క్యూ

మల్దకల్: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి తరలిరావడంతో ఆదిశిలాక్షేత్రం ఆవరణం భక్తులతో పోటెత్తింది. సద్దలోనిపల్లి కృష్ణస్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్ప, శేషంపల్లి శివసీతారామస్వామి, చర్లగార్లపాడు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి అభిషేకం చేసి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. భక్తులు స్వామి వారికి దాసంగాలు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. ఆదిశిలా క్షేత్రంలో భక్తులకు దాత తాటికుంట చంద్రశేఖర్‌రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, నాగరాజుశర్మ, ఆలయ సిబ్బంది ఉరుకుందు, శ్రీను, రంగస్వామి, శివమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

ధరూరు: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో శ్రావణమాసం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం 2వ శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

గద్వాల అర్బన్: గద్వాల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేయాలని శనివారం నియోజకవర్గంలోని రిజర్వాయర్ల పరిశీలనకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్‌రావు వినతిపత్రం అందజేశారు. జూరాల ప్రాజెక్టు వద్ద పర్యాటక బృందావన్ గార్డెన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గద్వాల కోట బురుజులు, రాయచూర్‌లోని కోటను సుందరీకరించాలని కోరారు. రాజీవ్‌మార్గ్ రోడ్డులోని రాజు విగ్రహాలు, ఫిరంగి వద్ద ఫ్లెక్సీలు పెట్టకుండా అధికారులకు ఆదేశించాలని, ఆడిటోరియం పునఃనిర్మించాలని తదితర పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో కోరారు.

ఉచిత విద్య అందించడం అభినందనీయం



శాంతినగర్: తల్లిదండ్రులు లేని నిరుపేదలకు ఉచిత విద్య అందించడం అభినందనీయమని ఎంఈఓ నర్సింహ అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లోని శివశివాని పాఠశాలలో 1వ తరగతిలో చేరిన తల్లిదండ్రులు లేని నలుగురు విద్యార్థులకు పదోతరగతి వరకు ఉచిత విద్య అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్ అందజేశారు. గతేడాది నుంచి నలుగురు విద్యార్థుల చొప్పున ఉచిత విద్య అందిస్తున్న కరస్పాండెంట్ శ్యామ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎంఈఓ కొనియాడారు.

గృహ నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

- మున్సిపల్ కమిషనర్ సరస్వతి

అలంపూర్ రూరల్: అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతన గృహ నిర్మాణాలు చేపడితే తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాలని కమిషనర్ సరస్వతి అన్నారు. పట్టణంలోని పుర పాలక కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పడిపోయిన పాత ఇంటి యజమానులకు మంగళవారం నోటీసులు పంపిస్తున్నట్లు తెలిపారు. పడిపోయిన ఇంటిని అలాగే వదిలేయడంతో చెట్టు మొలచి విష పురుగులు సంచరిస్తున్నాయని, వాటిని వెంటనే తొలిగించి ఇంటిని శుభ్ర పరుచుకోవాలన్నారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ నుంచి చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. టౌన్‌ప్లాన్ అధికారి నాలుగైదు చోట్ల విధులు నిర్వహిస్తుండడంతో ఇక్కడికి రాక 10 రోజుల పైనే అయిందని, అందువల్ల సమస్యలు ఉత్పన్నమౌతున్నాయన్నారు. ఆర్యవైశ్య అన్నదాన సత్రం 3వ అంతస్తు బిల్డింగ్‌కు అనుమతి ఇవ్వలేదని, వారికి రెండు మార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఇంటర్ కళాశాల ఆవరణ ముందు వేస్తు న్న దుకాణదారులకు నోటీసులు ఇచ్చామన్నారు. పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టి డ్రైయినేజీ సమస్యలు లేకుండా చేస్తున్నారని తెలిపారు.

త్వరలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం..

పట్టణంలో త్వరలో రోడ్డు వెడల్పు ప నులు ప్రారంభించనున్నట్లు కమిషనర్ తెలిపారు. టీయూఎఫ్ఐడీసీ రూ.3 కోట్ల నిధులతో గాంధీచౌక్ నుంచి తెలంగాణ అతిథి గృహం వరకు రోడ్డు పనులు, సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. పను లు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

చర్యలు తీసుకోవాలి



గద్వాల అర్బన్: తమ కాలనీలో ఇళ్లకు దగ్గరలో ఏర్పాటు చేసిన చికెన్, పౌల్ట్రీ స్టాక్ యార్డును తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలోని 12, 26వ వార్డుల ప్రజలు మున్సిపల్ కమిషనర్ దశరథంకు వినతిపత్రం అందజేశారు. చికెన్ పౌల్ట్రీ స్టాక్ యార్డులో చికెన్ వ్యర్థాలతో అనారోగ్య సమస్యలు, పరిసరాలంతా అపరిశుభ్రంగా మారడంతో పాటు దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. వెంటనే చికెన్ పౌల్ట్రీని తొలగించేలా చూడాలని కోరారు.

పీఏసీఎస్‌లో కొత్త రుణాలు పొందండి

అయిజ: ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల వరకు రుణమాఫీకి అర్హులై, 3వ విడుతల్లో రుణమాఫీ జరిగిన రైతులందరికి పీఏసీఎస్ ద్వారా తిరిగి కొత్త రుణాలు అందజేస్తామని సింగిల్ విండో ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణ మాఫీకి సంబంధించిన జాబితాను సింగిల్ విండో కార్యాలయంలో అతికించామని, రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలకోసం సింగిల్ విండో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూమి పాస్‌పుస్తకం, పాన్‌కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్‌లను దరఖాస్తు పత్రానికి జతచేసి, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు సింగిల్ విండో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

బడీడు పిల్లలతో పనులు చేయిస్తే చర్యలు



పెద్దపల్లిలో పత్తిపొలంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్దకల్: బడీడు పిల్లలతో రైతులు సీడ్‌పత్తి పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. శనివారం మండలంలోని పెద్దపల్లి, బూడిదపాడు, మల్దకల్ గ్రామాల్లో పోలీస్, ఐసీడీఎస్, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు సంయుక్తంగా సీడ్‌పత్తి పంట పొలాలను పరిశీలించారు. పత్తి పొలాల్లో బాలకార్మికులతో పనులు చేయిస్తున్నారనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం రైతులకు పంటపొలంలోనే అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకోవద్దని సూచించారు. పిల్లలతో పొలం పనులు చేయిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపునున్నట్లు రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉన్నారు.

మొక్కల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి



పెద్దొడ్డిలో మొక్కను పరిశీలిస్తున్న అధికారులు

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లో వన మహోత్సవంలో నాటిన మొక్కలను పెంచి సంరక్షించాలని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి సూచించారు. శనివారం మండలంలోని పెద్దొడ్డిలో ఇటీవల నాటిన మొక్కలను వారు పరిశీలించారు. మొక్కలు ఎండకుండా నీటిని అందించడంతో పాటు వాటికి ట్రీగార్డులను ఏర్పాటు చేసి సంరక్షించాలన్నారు. రైతులు ఉపాధి హామీ ద్వారా సాగుచేసిన పండ్లతోటలను పరిశీలించారు. పండ్లతోటల సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. తోటల సాగుపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ చెన్నయ్య, ఏపీఓ సుజాత, టీఏలు ఇబ్రహీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రాణ సంకటం

ధరూరు: గద్వాల–రాయచూర్ అంతర్రాష్ట్ర రహదారిలో వాహనదారులకు ప్రయాణం– ప్రాణ సంకటంగా మారింది. మండల కేంద్రంలోని ఎరుకలి వీధి వద్ద బీటీ తేలిపోయి గుంతలమయంగా మారింది. పదేళ్లుగా వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నా.. ఆర్అండ్‌బీ అధికారులు, పాలకులు పట్టించుకోలేదు. గతేడాది భారీ వాహనం ఇరుక్కుని రెండు రోజుల పాటు రాకపోకలకు ఇబ్బంది కలిగించింది. అయినా అధికారులు సమస్య పరి ష్కారం చేయలేదు. అధికారులు రోడ్డును సీసీగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన గద్వాల-రాయచూర్ రహదారి

అటెన్షన్ ప్లీజ్



అలంపూర్-రాయచూర్ మధ్య జూలెకల్ సమీపంలో రోడ్డుపైకి వచ్చిన ముళ్లపొదలు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపులేదు

శాంతినగర్: అలంపూర్–రాయచూర్ రోడ్డుపై ముళ్లపొదలు వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారి గుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తిరుగుతున్నా పట్టించుకోవడంలేదు. దీంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే ముళ్లపొదలు తొలగించాలి.

- ప్రశ్నించాల్సిన అధికారి పేరు : మహేష్, ఆర్అండ్‌బీ జేఈ, అలంపూర్.
ఫోన్ నంబర్: 8096091993

మెరుగైన విద్యను అందించాలి



విద్యాధికారులతో మాట్లాడుతున్న డీఈఓ ఇందిర

గద్వాల: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డీఈఓ ఇందిర సూచించారు. శనివారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విద్యాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యాధికారులు క్రమం తప్పకుండా వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని, అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యకు సంబంధించిన పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో ఎంఈఓలు అశోక్‌కుమార్, సురేష్, సెక్టోరియల్ అధికారులు శాంతిరాజు, ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు



రాఖీలు కట్టుకుంటున్న చిన్నారులు



రాఖీ ఆకారంలో నిల్చున్న పాఠశాల విద్యార్థులు



నందిన్నె పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు

శాంతినగర్: రాఖీ పౌర్ణమి వేడుకల సందర్భంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరినొకరు రాఖీ కట్టుకుని 'మీకు మేము రక్ష, మాకు మీరు రక్ష' అంటూ సంబరాలు చేసుకున్నారు. 600 మంది విద్యార్థులు పాఠశాల ఆవరణలో రాఖీ ఆకారంలో కూడి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మమత, ఉపాధ్యాయులు గోవిందు, వెంకటేష్, నవీన్, మాధవి, ఫిరోస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె శ్రీరాఘవేంద్ర పాఠశాలలోని శనివారం ముందస్తుగా విద్యార్థులు ఉపాధ్యాయులు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోదర, సోదరిమణులు మధ్య ఉన్న ప్రేమను తెలియజేసేది రాఖీ పండుగని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, రాజు, భారతి, నవిత, శ్రీదేవి, షాహిన్‌బేగం, యశోద, జమున ఉన్నారు.

